# నేను ఏం చెయ్యాలి చెప్పండి?

నలభై సంవత్సరాలు ఐపోయాయి.. ఈ ఇంటికి నేను కోడలుగా వచ్చి... చేతినిండా ఒక గంపె పిడతలతో. మా నాన్న ారు నన్ను తీసుకొచ్చారు.. అప్పుడు అమ్మ - అంటే మా అత్తగారు ఉండేవారు.. అత్తగారికి అత్తగారుగా, తల్లికి తల్లి ా.. ంన్న తల్లితో నేను ఉన్నది ఐదు సంవత్సరాలే కదా? ఆ తరువాత అత్తగారికి కోడలే కదా? నాన్నగారు చావడిలో నన్ను దింపేసి అక్కడే సిలబడి తువ్వాలుతో మొహం కప్పుకొని పెక్కి పెక్కి ఏడుస్తున్నారు.. నాకేం బోధపడలేదు.. అప్పుడు పెరటిలో సిలుచొని - అప్పుడే మొండితనం అతసిలో బాగా కనిపిస్తోంది - నాలి ంసి బయటి ి తీసి, చేతి వేళ్ళని తెంచుతూ, ఆ పచ్చి ఇటిక నేలమీద బొంగరం వదలుతానని హాఠం చేస్తున్న అతనే నా భర్త అని నాకు తెలియడానికి చాలా రోజులు పట్టాయి.. ఐతే దానికోసం అతను నా తలమీద ొట్టాలా? నేనుకూడా ' సరేరా ' అని ఒకసారి బాగా వాయించాను. వంటగదిలో ఉన్న మా అత్తగారు పరుగెత్తుకొని వచ్చారు: "ఐయయ్యో! ఏమిటే ఇది? వాడు, పీడు అంటున్నావు? " "మరి వాడు మాత్రం నన్నెందుకు కొట్టాలి? " ఆపిడకి ఒకటే నవ్వు. నన్ను కౌగిలించుకొని మా బంధుత్వం ఏమిటో పివరించి చెప్పారు. అన్ని సంగతులూ బోధపడే కాలం వస్తే అవే బోధపడుతాయి..అలోచించి చూస్తే నాకే ఆశ్చర్యంగా ఉంది.. నాకు మావారిమీద ఎందుకు ఇంత భయం వచ్చింది? భయం అంటే అది ఒక సంతోషమైన భయం.. మర్యాదతో వచ్చే భయం... భయం అనికూడా చెప్పలేం, అది ఒక పిధమైన భక్తి.. ఎలాగో వచ్చేసింది.. నలభై సంవత్సరాలకి పైగా ఐపోయింది..

' ఇతన్ని పెళ్ళిచేసుకొని నేనేం సుఖపడ్డాను? నాకు ఇది ఉందా, అది ఉందా? ' అని వాపోతూ ఎంతమంది ఉన్నారు! అస్తమానం - ఈ చెరువు ంట్టునుంచి ఆోపిల ప్రాారం వరంూ మొరపెట్టు ొని తిరిగే పీళ్ళందరూ ఏం మనుషులో అమ్మా!

నాకు ఎటువంటి కొరతా లేదు.. అవును, కావాలంటే ఏ దేవాలయంలో ఐనా సరే మడి కట్టుకొని ఖచ్చితంగా చెప్తాను: నాకు ఎటువంటి కొరతా లేదు. ఐతే చూసినవాళ్ళు అంటారు: నాకు పిల్లలు లేరనే సంగతి పెద్దగా చెప్తారు.. చెప్తున్నారు..నేనుకూడా పిన్నాను. ఎందుకు అబద్దం చెప్పాలి..ఒకప్పుడు నేనుకూడా దాని గురించి బాధ పడేదాన్ని..కాని తరువాత అది ఎంత అజ్ఞానమని నేను అర్థం చేసుకున్నాను..నేనే అది తెలుసుకోలేదు, మావారు నాకు బోధపరిచారు. అతనికే అది సాధ్యం: నోరు తెరిచారంటే ఎక్కడినుంచి ఈ సూత్రాలన్ని చెయ్యి కట్టుకొని అతని ముందు సిలబడతాయో? మన శాస్త్రాలనుంచి, వేదాలనుంచి సిదర్శనాలు చూపించి ఎటువంటి ప్రశ్న ఐనా,

ఎటువంటి అజ్ఞానులు తెలుసుకోవాలన్నా, తన మాటలతోనే ఇతను వాళ్ళకి జవాబు చెప్తారు . . అలాంటి వాక్శుద్ధి . . అలాంటి జ్ఞానం . . అది అతనికే సాధ్యం . . ఏమో మావారి ˇరించి నేను గొప్పగా పొగడుతున్నానని అనుకోకండి . . అతన్ని పొగడడానికి తగిన జ్ఞానం నాకు లేదు . . ఇటువంటి విద్వాంసుడికి నాలాంటి నిరక్షరˇక్షి భార్యˇా వచ్చి చేరాను చూసారా . . నేను దీనిగురించి అతనితో చెప్పాను . . అతను ఒక ప్రశంగమే చేసేసారు . . అతనికి నేను భార్యగా ఉండడం ఎంత ఉచితమని. అతనికి నావల్ల ఎంత సంతోషమో అని అతను నాకు చెప్పిందంతా నేను మీతో చెప్పగలనా? నేను అతనికి తగిన భార్యగా ఉండనీ, అందువలన అతన్ని పొగడడానికి నాకు అర్హత ఉందని చెప్పˇలమా?

మహా విద్వాంసులు శ్రీ .________________ అని చెప్తే ఈ రాజధానిలో అందరికీ తెలుసు. ఇతని ఖ్యాతి ఈ చెన్నపట్టం నుండి కాశీ వరకు వ్యాపించి ఉంది.

ఇతని దగ్గర చదువుకున్న వాళ్ళు, నాతో ఇంటి పనులు చేసినవాళ్ళు, ఎంతమంది కలెక్టర్లుగాను, పెద్ద పెద్ద పనుల్లోను ఉన్నారో తెలుసా?

మనమే ˇసి, మనమే పెంచి, పిల్లి ˇˇల్లాˇ జీవించాలా ఏమిటి?



ఇదిగో, ఇప్పుడుకూడా ఈ శంకర మఠం వాసరాలో పిల్లల్ని వరుసగా ఎదుట కూర్చోపెట్టి ఇతను వాళ్ళకి విధ్యాభ్యాసం చేస్తున్నారు . .ఇతని నాభినుంచి వెలుబడే ఆ గంభీరమైన ద్వని వింటే నా దేహం ఎలా పులకరిస్తోంది! ఆ తరువాత ఆ పిల్లలందరూ సమశ్రుతితో వల్లించుతుంటే . . ఆ పిల్లలు అంత శ్రద్ధతో, భక్తితో, మృదువైన కంఠంతో, ఇతనిలాగే చెప్పాలని ప్రయత్నించి ఆ గాంభీర్యం లేక ఆ స్థాయిని మాత్రం అందుకోవాలని కడుపు కట్టుకొని, చాతీ మీద చేతులు వేసి ఉచ్చాటనం చేస్తున్నారే . . . . అది చెవిలో పడితే నాˇ కడుపులో ఏమో చేస్తుంది . . ఇదేం కన్నవాళ్ళకి మాత్రం ఏర్పడుతుందా?

ఇతను అనేవారు: " పిల్లల్ని కనడం ఏం పెద్ద పని కాదు; వాళ్ళ కడుపు నింపడం ఏం పెద్ద పని కాదు. పాండిత్యం, శీలం ఇచ్చి ఒక పిల్లవాడిని జ్ఞానస్తుడుగా చెయ్యడమే ఒక పెద్ద పని. మనందరం సాధారణ పిల్లల్ని కన్నవాళ్ళం అనే పేరు కంటే ఇటువంటి జ్ఞానస్తులని ఉత్పత్తి చేసేవాళ్ళం అనే పేరే శ్రేష్ఠమైనది. " ఇంకా ఏమేమో చెప్తారు, నాకు అవన్నీ తిరిగి చెప్పడం చేతకాదు. కాని, అతని చెప్పేది ఎంత సత్యం అని నా మనసుకు అర్ధమవుతోంది . .

ఇతని దగ్గర చదువుకొని ఇప్పుడు చెన్నపట్నంలో ఏదో కాలేజిలో సంస్కృత ప్రొఫెసర్ గా ఉన్నాడే చీమాచ్చు . . వాడికి ఇప్పుడు పండితులు శ్రీనివాస శాస్త్రి అని పేరట! పిన్నడానికి మనసుకి ఎంత ఇంపుగా ఉంది! కంటేనా? కన్న తల్లి ఈ ఊరులోనే ఉంది . . తన కొడుకు తన్ను సరిగ్గా చూడటంలేదని నిత్యమూ శపిస్తున్నాది . .

మావారు ఒక్కొక్క సంగతి చెప్తున్నప్పుడు చమత్కారంగా వాదిస్తున్నట్లు అనిపిస్తుంది; ఐతే, గభీమని, అవాళ అతను ఎంత చక్కగా, ఉచితంగా చెప్పారన్నట్టు ఒక్కొక్క సంఘటన జరుగుతుంది.

ఆ రోజు కోపిలకి పెళ్ళీ వచ్చే దారిలో చీమాచ్చు తల్లి, నన్ను పి, చీమాచ్చు తన్ను తిరిగికూడా చూడకుండా తన అత్తగారి ఇంటికే పెళ్ళిపోయాడని, వాడిని పెంచి, చదిపించడానికి తను పట్ట కష్టాలను కృతజ్ఞత లేకుండా మరిచిపోయాడని, ఏడుస్తూ వాడిని శపించుతూంటే నాకు అనిపించింది: ఇలాగ కనడం ఎందుకు, శపించడం ఎందుకు? ఏమో ఆమెకు సమాధానంగా నా తల ఊపేనేగాని నాకు అంతా అర్ధమయింది: ఈ ముసలమ్మకి ఒకటే అశూయ! ఆమెకి ఇక్కడ ఎటువంటి కొరతా లేదు, సౌఖ్యంగానే ఉంది . . కాని తను కన్న కొడుకు మూలం తక్కినవాళ్ళు



సుఖపడుతున్నారనే కోపమే ఈపిడ మనసుని బాధిస్తున్నాది. . . బాధ్యత కోరేవారు ఎందుకు మమకారం చూపలేకపోతున్నారు?

అన్నీ ఇతను చెప్పే నాకు బోధపడుతాయి. లేకపోతే నేనుకూడా ఆ ముసలమ్మతో కలిసి ఆ చీమాచ్చుమీద ఒక పాట పాడి ఉంటాను.

ఇతను అన్ని పిషయాలూ ఎంత కరాఖండిగా, ధీర్ఘంగా ఎలాగ పిమర్శిస్తున్నారు! అందువలన తనకి నష్టమా లే˘ లాభమా అని కొంచంకూడా ఆలోచించరు. ఎంతమంది తనతో ఒప్పుకుంటారు లేక ఒప్పుకోరు అనే పిచారం ఇతనికి లేదు. అతని వాదానికి సరిరాని ఒక పనిని ఈ ప్రపంచమే అతని నెత్తిపై రుద్దితే దాన్ని అలాగే తోసి పారెస్తారు; ఆ తరువాత తను అలాగ నిరాకరించడం ఎంత న్యాయమని ఈ ప్రపంచాన్నే లాగి పక్కన పెట్టుకొని వాదించడానికి సిద్ధమవుతారు. నేను కుడా ఇన్ని సంవత్సరాలూ చూసానుగా . . . . ఒక్కరైనా సరే ' అదేమో స్వామీ, మీరు చెప్పేది సరిగ్గా లేదు, ' అని ఇంతవరకు అనలేదు . . .

వాళ్ళందరితో వసారాలో కూర్చొని ఇతను మాట్లాడుతుంటే నేను ఇతని పీపు పెనుక ఇంకొక గదిలోనుంచి పింటూ ఉంటాను. ఇతను మాట్లాడే చాలా సంగతులు నాకు అర్థం కావు. ఇతను ఎలా ఇంగ్లీషు మాట్లాడుతున్నారు! నాకు తెలిసి ఇతను తన ఇరవై వయసులో ఇంగ్లీషు చదివారు. ఒకతనికి ఇతను సంస్కృత పాఠాలు నేర్పిస్తూ - అతనికి మావారి˘ంటే వయసు ొంచం

ఎక్కువ - అతని దగ్గర ఇంగ్లీషు నేర్చుకున్నారు. ఇక్కడనుంచి కుంబకోణం వెళ్ళి ఏవేవో పరీక్షలుకూడా రాసారు.

ఇప్పుడు ఇతను రాసిన పుస్తకాలు అక్కడ ఉన్న విద్యార్తులకి పాఠ పుస్తకాలుగా ఉన్నాయట.

పది సంవత్సరాల ముందు కాశీలో ఏదో ఒక సదస్సుకి ఇతను వెళ్ళినప్పుడు నేనుకూడా వెళ్ళాను. ఇతన్ని గౌరవించి ఏమేమో బిరుదులు ఇచ్చారు. అది చూసి నేను చాలా గర్వపడ్డాను. ఒక వెండి బిందెలో గంగా జలం తీసుకొని వచ్చి ఊరిలో అందరికీ ఇచ్చాను. నాకేం తక్కువ!

అప్పుడే కాశినుంచి తిరిగి వచ్చేటప్పుడు చెన్నపట్నంలో చీమాచ్చు ఇంట్లో కొన్ని రోజులు గడిపాం. వాడు తన పెద్ద కారుతో మమ్మల్ని రెయిల్ స్టేషంలో వచ్చి చూసాడు. మమ్మల్ని ప్లేట్ ఫారం లో నిలబెట్టి నమస్కారం చేసాడు. చెన్నపట్నంలో కారు లేకుండా ఏమీ వీలవదట. అప్పుడుకూడా ముందులాగే మావారి ఎదుట చేతులు కట్టుకొని మర్యాదగా ఏమేమో ప్రశ్నలు అడిగితే ఇతను బోధపరిచారు. కాని వాడు కాలేజికి బయలుదేరినప్పుడు చూస్తే నాకే భయం వేసింది. దొరలాగా ఏమేమో తొడుక్కున్నాడు. ఇతనేమో వాడిని చూసి వోరునవ్వారు.

తరువాత ఒక రోజు మా ఇంటిముందు ఒక పెద్ద కారు వచ్చి ఆగింది. ఎవరెవరో పెద్ద మనుషులు - చీమాచ్చు ప్రొఫెసరు -



ఉన్నాడే ఆ కాలేజీలో పని చేసేవారట - అందరూ వచ్చి ఈ ఇంటి వసారాలో కూర్చున్నారు. చీమాచ్చు మాత్రం తన సొంత ఇల్లులాగా మా వంటగదివరకు వచ్చేసాడు. నేను వాడిని "నువ్వెందుకు అప్పుడప్పుడు ఇక్కడ వచ్చి మీ అమ్మను చూసుకోకూడదు?" అని అడిగాను. "అదేం నాకు చేత కాదు; నాతో వచ్చేయి అని అంటే మా అమ్మ వినదు," అని విచారంతో అన్నాడు. తరువాత తను వచ్చిన పని గురించి చెప్పాడు:

వీడు పని చేస్తున్న ఆ కాలేజిలో మావారిని పెద్ద ఉద్యోగంలో నియమించడానికి అక్కడ తపస్సు చేస్తున్నారట. కాని ఇతన్ని నేరుగా అడగడానికి వాళ్ళకి భయం. ' సరే, నేను మాట్లాడి అతను ఒప్పుకున్నట్లు చేస్తాను,' అని ధైర్యం చెప్పి చీమాచ్చు ఇక్కడకి వాళ్ళని తీసుకొచ్చాడట. ఇంకా ఏమేమో చెప్పాడు . . నాకుకూడా మావారు ఒప్పుకుంటారేమో అని ఒక ఆశ . .

ఇతను రాగానే అందరూ వసారాలో కూర్చొని మాట్లాడారు, మాట్లాడారు, అలాగ మాట్లాడారు. నేను నా గదిలోనుంచి వింటూనే ఉన్నాను. ఇతను చెప్పేది నాకు బోధపడలేదు, కాని ఒకటి అర్థమైంది. ఇతని దగ్గర వాళ్ళ పప్పు ఉడకలేదు . .

ఆఖరికి వాళ్ళందరూ వెళ్ళినతరువాత మా వారిని అడిగాను: "మీరు ఈ ఉద్యోగంకి ఎందుకు సమ్మతించకూడదు? అక్కడ చదివేవారూ విద్యార్థులే కదా? మీకెందుకీ మొండితనం? పాపం,

చీమాచ్చు చాలా  శతో, నమ్మకంతో వచ్చాడు!" నా మాటలు పిసి ఇతను నవ్వారు.

ఈ నవ్వు ఇతనికి పుట్టుకతో వచ్చినది. అందులోనూ నా దగ్గరే ఈ నవ్వు.

ఇతను నవ్వుతూ చెప్పారు:

" చీమాచ్చులాగ నేనుకూడా వేషాలు వేసుకొని తిరగాలి అని నీకు ఆశగా ఉందా? నీకు తెలియదూ  పిధ్యాభ్యాసం చేసేవాళ్ళు జీతం పుచ్చుకోకూడదని? పాఠం చెప్పేవాడికి కూలీ ఇచ్చినతరువాత శిష్యుడికి అతని మీద ఎలాగ మర్యాద ఉంటుంది? ఆ గురువుకూడా కూలీకోసం పని చేసే మనిషి ఐపొతాడు . . అంతేకాదు, ఒక జెండా పట్టుకొని, గోల పెట్టడానికి నన్ను పిలవ ` పోయినా, నన్ను ఆ గుంపుకి ఒక నాయకుడుగా ఉండమంటారు . . నేను అలాగ ఉండగలనా, నువ్వే చెప్పు . . "

నేనేం చెప్పను? ఏమీ అనకుండా అతను చెప్పేది నోరు మూసు ొని పిన్నాను.

నా ఊహలో ఇతను ఒక చొక్కా తొడుక్కొని నిలబడితేనే నాకు నవ్వు వస్తోంది! ఆ తలంపే అర్ధం లేకుండా ఉందికదా? నేనుకూడా ఇతనితోపాటు నవ్వేసి ఆ సంగతి వెంటనే మరిచిపోయాను.



ఇతనిగురించి ఇంత తెలిసికూడా నేను అవాళ అతన్ని అలాగ అడిగినందుకు నేను సిగ్గు పడ్డాను. అవును, ఈ నలభై సంవత్సరాలూ నేను ఒక జడ్డిగానే ఉన్నాను . . అప్పుడప్పుడు ఏమైనా ఒక పిచ్చి పని చెయ్యడం, అది చూసి ఇతను నవ్వడం; నా జన్మ ఇలాగే ఐపోయింది.

చూడండి . . పది రోజులు ముందు - ఇలాగే - ఇతని దగ్గర చదువుకుంటున్న ఒక అబ్బాయి ఒక చీటీని నా దగ్గర తీసుకొచ్చి " ఏమండీ, ఇది గవర్నమెంటులో నడిపే లాటరీ పోటీ . . ఒక రూపాయి మాత్రమే . . ఇది దొరకడం కష్టం . . నేను మీకోసం పట్టుకొచ్చాను ' అని చెప్పాడు. నేనుకూడా ఏమీ ఆలోచించక 'పాపం, అబ్బాయి మనకోసం శ్రద్ధగా తెచ్చాడుకదా ' అని ఒక రూపాయి ఇచ్చి అది పుచ్చుకున్నాను.

ఆ అబ్బాయి దాన్ని గురించి ఒక ప్రశంగమే చేసేసాడు: చాలామంది ఆ లాటరీలో గెలిచి లక్షాధిపతులుగా మారిపోయారట. అందులో పేదవాళ్ళే గెలుస్తున్నారట. ఇంకా ఏమేమో చెప్పాడు. నేను ఊరికే తమాషా ి  ొన్నాను. ాని  సాయం ాలమే మావారు వసారాలో ఐదుగురో ఆరుగురో మధ్య కూర్చొని ఈ లాటరీని ఖండించడం పిని నేను ఉలిక్కి పడ్డాను.

గదిలోనుంచి ఇతని మాటలు వింటూంటే నాకు అలాగే నా రెండు బుగ్గల మీద ఎవరో బాగా వాయించినట్లుంది.

అందులోనూ అవాళ ఇతను మాట్లాడడం మామూలుగా అతను నిదానంగా వాదం చేసేలాగ లేదు. ఈ ప్రపంచాన్నే శపిస్తునట్లు అతను ఆవేశంతో అరిచారు:

ఇతనికి ఎందుకు ఇంత కోపం అని నాకు బోధపడలేదు.

" ఈ దేశంలో ఇది జరగవచ్చా? జూదరి జూదం ఆడనీ, రంకుతనం చేసేవారు రంకుతనం చెయ్యనీ; కాని రాజరికం చేసేవారు, రాజపరిపాలన చేసేవారు ఇలా చెయ్యవచ్చా? ఈ కలియుగంలో మనం నాశమవడానికి ఇదే నిదర్శనం! నీతి తప్పకుండా పరిపాలన చేసిన ఆ ధర్మరాజు ఎలాగ నాశమయ్యాడు? బాగా ఆలోచించండి . . ధర్మరాజే జూదంవలన నాశమైపోయాడు; జూదంలో గెలిచినా, ఓడిపోయినా, వాళ్ళ జీవితాలు వృధా అనే సత్యాన్నే కదా మహాభారతం మనకి చెప్తోంది? జూదంలోనూ ఒక ధర్మం ఉంది, వినండి . . సమ అంతస్తులో ఉన్నవాళ్ళే జూదం ఆడవచ్చు; అదీ ఒక పాపమే, కాని ఆ పాపానికి ఒక హద్దు ఉంది. రాజరికంచేసేవారూ, రాజపరిపాలన చేసేవారూ పామర జనులను ఇటువంటి మాయాజాలం చేసి జూదం ఆడుతున్నారే, ఇది న్యాయమేనా? అంతే, ఇక ప్రజల మధ్య ఎటువంటి వ్యవస్థ ఉండదు! ఇక దారిద్ర్యం వలన



నాశమవడానికి బదులు జూదం మూలంగా ప్రజలు నాశమవుతారు . . తిరువళ్ళువర్ పేరులో వీధికి వీధికి శిలలు పెట్టి ప్రతిష్ట చేస్తే సరి ఐపోతుందా? అతనే జూదం గురించి రాసి ఉన్నారే . ." అని ఇతను ఆ పది పద్యాలని వర్ణించి అర్ధం కూడా చెప్పారు; మహాభారతంలోనుంచికూడా శ్లోకాలు చదివారు. "ఖర్మ . . ఖర్మ . . ఇక మీ బ్రతుకు అంతే . " అని తలపై కొట్టుకున్నారు.

నాకు కడుపు తిప్పింది. ఎందుకీ వెధవ రూపాయితో ఈ లాటరీ టికెట్టు కొన్నానని వాపోయాను. ఐనాకూడా ఎందుకు ఇతను ఇంత ఆవేశంతో దీన్నిగురించి వాదిస్తున్నారని నాకు బోధపడలేదు. ఇతను చొక్కా వేసుకోరు; అందువలన ఈ ప్రపంచంలో అందరూ ఇతనిలాగే చొక్కా లేకుండా, పిలకతో, పంచాంగం చూసే క్షవరం చేసుకోవాలని ఇతను వాదిస్తారా? నేను చేసిన పనికి నేనుకూడా సరి ఐన వాదాన్ని నాలో తయారుచేసుకున్నాను.

ఆ చీటీని పుచ్చుకొని ఇప్పుడు నా దగ్గర అది ఉంటే అందువలన ఏం కష్టం? కాని మన దురదృష్టంవలన మనకి ఒక నూరు రూపాయలు వస్తే . . ఊరంతా అందరికీ తెలియదూ?

అంతే కాదు, ఇతను ఇలాగ మాట్లాడుతుంటే నేను లాటరీ టికెట్టు కొన్నది తెలుస్తే అందరూ మావారి చిత్తశుద్ధిని అనుమానిస్తారుకదా? అప్పుడు నేనేం చేస్తాను?

ఆ అబ్బాయి - నాకు చీటి ఇచ్చినవాడు - చెప్పాడు: పత్రికలవారు, ఫోటొగ్రాఫర్తో ఎటువంటి గ్రామమైనా పెదకి ఈ లాటరీలో గెలిచినవాళ్ళని కనుక్కుంటారట. చెన్నపట్నంలో దీనికోసం పెద్ద ఉత్సవం జరిపి ఒక పెద్ద మనిషి మూలంగా ఈ పురస్కారాన్ని ఇస్తారట! ఇదేం ఖర్మ, దేవుడా?

సరే, ఏమో కొనేసాను; ఎందుకీ ఉత్తి కల్పన అని ఇతని దగ్గర దీనిగురించి నేను ఒక మాటకూడా చెప్పలేదు .

కావాలనే ఆ రోజు ఇతనికి అన్నం వడ్డించినప్పుడు నేనే రంభించాను .

"ఏమిటది? ఏదో ప్రైజ్ టికెట్టు అని అంటున్నారు . . ఒక రూపాయి ఇచ్చి కొన్నవాళ్ళకి ఒక లక్ష రూపాయలు దొరుకుతాయట . . గవర్నమెంటులో ఉన్నవారే దీన్ని నడపడంవలన ఇందులో ఎటువంటి మోసం, దగా లేదంటున్నారు. పక్కింటి అమ్మాయి పది టికెట్టులు ఒకేసారి కొందట . . . అది . . .ఏమిటది? " అని అడిగాను.

"ఈ సంగతి మన వంటగదివరకు వచ్చేసిందన్నమాట! అది ప్రభుత్వం జరిపే జూదం - అంతే. కలరా లాగ ప్రజలను పీడించే ఒక వ్యాధి అది. కలరా, మశూచి వంటి వ్యాధులని నివారించడానికి పనిచేసే ప్రభుత్వమే ఇదికూడా చేస్తున్నాది.



అందువలన వాళ్ళకి డబ్బు వస్తోందట, పేదవాళ్ళు లక్షాధిపతులవుతున్నారట! ఎలాగో పోనీలే . . నువ్వూ నేనూ లక్షాధిపతులవలేదని ఏడుస్తున్నామా? మనకేం దాన్నిగురించి గొడవ?" అన్నారు.

"ఎవరైనా మీ దగ్గర వచ్చి ఒక లక్ష రూపాయలు ఇస్తే వొద్దు అని చెప్పేస్తారా?" అని అడిగాను.

ఇతను నన్ను చూసి నవ్వారు. నాకు ఒకటే అవమానం; నా దేహం వొణుకుతోంది.

'నలభై సంవత్సరాలు నాతో కాపురం చేసిన నీకా ఇటువంటి సందేహం? ' అని అడుగుతున్నట్లు ఉంది అతని చూపు . . నేను తల వంచుకున్నాను.

" మీరు వొద్దు అని చెప్తారు, అది నాకు తెలుసు. కాని ఎందుకు అలాగ చెప్పాలి అని అడుగుతున్నాను. మీ ముత్తాతకి మాన్యంగా దొరికిన ఈ ఇంట్లో, పడమటి భాగంలో మూడు సంవత్సరాలుగా గోడల్లో పగులు ఏర్పడి, వర్షం కురిసినప్పుడు తెప్పంలాగ ఐపోతోంది కదా - దాని సరి చెయ్యడానికి దారి తెలియక మనం ఉన్నాం; మనకి డబ్బు అవశ్యమే కదా? ఎందుకు మనం అదృష్ట లక్ష్మిని నిర్లక్ష్యం చెయ్యాలి అని ఆలోచిస్తున్నాను. అది తప్పంటారా?" అని అడిగాను.

" ఓ! నువ్వు మాట్లాడడం చూస్తే నీకు ఆ లాటరీ టికెట్టు కొనాలని ఆశ; అలాగేనా?" అని అడిగారు.

నేనేం బదులు చెప్పలేదు.

"వెర్రిదానా . . వెర్రిదానా . . ఆశ మానంకి శత్రువు. అందులో మనకి బహుమానం రాదనే కారణంవల్ల నేను అది తప్పు అని అనలేదు. అది అధర్మంగా చాలా మంది కడుపు మంటతో సంపాదించిన డబ్బు అని అంటున్నాను. యోగ్య మార్గంలో కాకుండా వచ్చే డబ్బు పాపాల మూట కదా? నువ్వు మా ముత్తాతల గురించి చెప్పావు . . వాళ్ళందరూ ఉంచవృత్తి చేసే మహా మేధావులుగా జీవించారు . . నాకు బాగా జ్ఞాపకం ఉంది . . మా నాన్నగారు ఇదే శంకర మఠంలో పగలంతా పిల్లలకి విద్యాభ్యాసం చేసేవారు. . సాయంకాలం కాలక్షేపం చేసేవారు . . పొద్దునే ఉంచవృత్తికి వెళ్ళేవారు . . ఇంకొక వేళకి మిగిలేటట్లు కాకుండా ఆ పాత్ర ఉంటుంది . . శ్లోకాలు వల్లించుతూ వీధిలో నడుస్తారు . . ఆ ఆ ఇంట్లోనుంచి పిల్లలు తమ చేతుల్లో బియ్యం తీసుకొనివచ్చి అతనికి బిక్ష ఇస్తారు . ఎందుకు తెలుసునా పిల్లలే బిక్ష ఇవ్వాలని నియమం పెట్టారు? పెద్దవాళ్ళ చేతులైతే ఒక నాలుగు ఇళ్ళ తరువాత ఆ పాత్రం నిండిపోతుంది . . తక్కిన వాళ్ళందరు వాళ్ళ ఇంట్లో కాచుకొని ఉంటారే? వాళ్ళ కానుకని అడ్డగించిన పాపం వచ్చేస్తుంది కదా? అందువలనే ఆ పాత్ర



నిండిన తరువాత ఎవరైనా బిక్ష తెస్తే దాన్ని తీసుకోరు - బిక్ష తెచ్చినవారి మీద అందులోనుంచి రెండు మూడు అక్షింతలు తీసి వాళ్ళ తలమీద పోసి ఆశీర్వాదం చేస్తారు . . ఆ వంశంలో పుట్టిన పుణ్యం వలనే నాకు ఈ జ్ఞానం వచ్చింది; ఇంతకంటే మరేం అదృష్టం కావాలి అని నాకు తెలియదు . . ఈ నెమ్మదిని, ఆరోగ్యవంతమైన మనసుని ఎన్ని లక్షలు ఇవ్వగలవు? జూదం మూలంగా, డబ్బు ద్వారా ఈ ప్రభుత్వం లక్షాధిపతులని ఉత్పత్తి చెయ్యవచ్చు; కాని ఒక జ్ఞానస్తుడని, ఒక చదుర్వేద పండితుడుని వీళ్ళు ఇవ్వగలరా? " అని రోజంతా నా దగ్గర మాట్లడారు.

ఇదంతా జరిగి పది రోజులైపోయాయి . . నేను చీటి గురించే పూర్తిగా మరిచిపోయాను . .

నిన్న ఆ పిల్లవాడు - నాకు ఆరోజు టికెట్టు అమ్మిన అబ్బాయి - ఒక పేపరు తీసుకొచ్చి "ఇందులో లాటరీలో గెలిచినవాళ్ళ నంబర్లు వచ్చాయి . . మీ టికెట్టుని తీసుకురండి . . చూద్దాం . ." అని ఉత్సాహంతో అరుచుకుంటూ వచ్చాడు. మంచి వేళ! అతను అప్పుడు ఇంట్లో లేరు . .

నాకు కడుపు తిప్పింది.

"దేవుడా, నన్ను కాపాడు," అని నేను ప్రార్థించడంతో ఒక యుక్తి తోచింది.

"దాన్ని ఎక్కడ పెట్టానో నాకు జ్ఞాపకం లేదురా," అని వాడితో ఒక అబద్ధం చెప్పేసాను. ఆ నంబరుకి ఏమైనా బహుమానం వస్తే ఈ ఊరులో అందరు గుంపుగా మా ఇంటి ముందు పుంజుకోరూ?

ఆ పిల్లవాడికి మొహం అలాగే వాడిపోయింది.

వాడు కోపంతో నన్ను చూస్తున్నట్లు ఆ పేపరుని పడేసి వెళ్ళిపోయాడు.

వాడు వెళ్ళినతరువాత నేను ఆ పేపరుని తీసుకొని నా గదికి వెళ్ళి ఒంటరిగా దాన్ని చూసాను.

నాకు చదవడం తెలియదుకాని సంఖ్యలు అర్ధమవుతాయి. ఆ సంఖ్యల ముందు ఏవో అక్షరాలు ఉన్నాయి, అవేమో నాకు తెలియదు. కాని అదేలాగ నా చీటీలో ఉందా అని పెదికి చూసాను.

దేవుడా! మొట్టమొదటే అదేలాగ రెండు అక్షరాలు . . తరువాత అదేలాగ మూడు, ఏడు, సున్నా, . . ఒకటి, ఒకటి, ఆరు!

అంటే . . ఆ లక్ష రూపాయల బహుమానం నాకే వచ్చిందా? ఐయయ్యో, నేను ఇప్పుడేం చేస్తాను?

మధ్యాన్నం ఆయన రాగానే ఆ చీటిని తీసుకొని వెళ్ళి అతని కాలికింద పెట్టి "నన్ను క్షమించండి . ." అని ఏడ్చాను.

"నేనేమో ఏదో తమాషాకి ఆ అబ్బాయి అడిగాడని అది కొనేసాను. దీనిగురించి మీరు ఇంత కోపంగా ఉన్నారని నాకు కొన్న తరువాతే తెలిసింది. ఇందులో మనకేం బహుమానం వస్తుందని



నేను అజాగ్రత్తగా ఉండిపోయాను. నా`ం బహుమానం రాకూడదు అని దేవున్ని కూడా ప్రార్ధించేను . . మరి ఇప్పుడు ఇలా ఐపోయింది . . మీరు నన్ను క్షమించి దీన్నీ నన్నూ అంగీకరించాలి . ." అని బతిమాలాను.

అతను మళ్ళీ నవ్వారు; నవ్వుతూనే నన్ను ఎత్తి సిలపెట్టారు. మొహంలో నవ్వు మారనే లేదు. అతను అన్నారు:

"ఏమే, నువ్వు ఇప్పుడు లక్షాధిపతి ఐపోయావు. సభాష్ . .! ఇది నాకు సంబంధం లేకుండా నువ్వే సంపాదించుకున్న సంపద. నువ్వెందుకు దీన్ని నా కాలుకింద పెట్టి ఈ పాపాన్ని నా తలలో కట్టి నన్ను మోయమంటున్నావు? నేను లక్ష రూపాయలు వొద్దు అని చెప్పినది తమాషాకి కాదు, సిజంగానే నాకు అది వొద్దు. నాకు ఇప్పుడు ఉండే బెంగ అంతా ఇదే: ముందు లాగ, అంటే ఇరవై సంవత్సరాల ముందు ఉన్నట్లు, ఇప్పుడంతా వేదాభ్యాసం చేసేవాళ్ళు తగ్గుతూ వస్తున్నారు. ఇంకొక పది పిధ్యార్ధులు దొరికితే చాలు . . వాళ్ళు డబ్బు వలన రాకూడదు; డబ్బు కోసమూ రాకూడదు. అది నీకు బోధపడదు. సరే, అది నీ ప్రశ్న . .నేను ఎప్పుడూ ఉంచవృత్తి చేసి జీవించే బ్రామ్మణున్ని; మా నాన్నారూ, తాతగారూ, ముత్తాతతలూ - అందరూ ఆ మార్గంలోనే వచ్చారు. ఒక లక్షాధిపతికి భర్తగా ఉండే అంతస్తు, గుణం నాకు లేవు . ." అని ఏమేమో అంటున్నారు ఇతను . . .

"ఎందుకు మన ఇద్దరినీ ఇలా పిడదీసి మాట్లాడుతున్నారు మీరు? ఇప్పుడు నేనేం చెయ్యాలి, అది చెప్పండి . . అది నేను తప్పకుండా చేస్తాను . . నాకు ఇలా జరుగుతుందని తెలియదు, జరిగిపోయింది . . ఇక నేను ఏం చెయ్యాలి? " అని మళ్ళీ మళ్ళీ ఇతన్ని అడుగుతున్నాను . .

ఎటువంటి దయా, జాలీ లేనట్టు అతను మళ్ళీ నవ్వుతున్నారు.

ఆఖరికి అతనికి పాఠశాలకి వెళ్ళడానికి సమయం వచ్చేసిందట . . వెళ్తున్నప్పుడు నవ్వుతూ చెప్పారు:

" ఈ లాటరీ టికెట్టుని ఉపయోగించుకోవాలి అని నువ్వు నిశ్చయిస్తే అది నీ ఇష్టం. తిన్నగా పెళ్ళి ఫోటో తీసుకొని పత్రికలలో అది ప్రచారమై నువ్వు హాయిగా ఉండవచ్చు. నువ్వు ఎవరి భార్యవని చెప్పకూడదు . . నీ తృప్తికోసం ఆ అబద్దాన్ని చెప్పుకొని కాలం గడుపుకో . . లేకపోతే ' ఈ మాయ వలలో నేను చిక్కకుండా ఉంటాను ' అని ఈ వెధవ టికెట్టుని చింపేయి; అవును, దాన్ని చించి పారేయి. మరెవరికైనా ఇచ్చి దానికి వడ్డీ తీసుకొని జీవించితే అదీ పాపమే! పాపిష్టి మనసుకి ఇటువంటి ఆలోచనలు వస్తాయి. వాటికి బలి అవకుండా ఎటువంటి కుటిలమైన దారిలోనూ పడకుండా ఆ టికెట్టుని చింపి పారేయి. ఈ రెండూ దారులూ నీ ఇష్టం. పాపమా, భాగ్యమా అని నిర్ణయించేది నువ్వే; నేను ఇక వెళ్ళాలి . ." అని అంటూనే వెళ్తున్నారే ఇతను!

ఇప్పుడు నేనేం చెయ్యను చెప్పండి . .

దేవుడా? ఒక లక్ష రూపాయలు! ఈ ఒక లక్ష రూపాయల్ని, అదృష్ట లక్ష్మిని ఎటువంటి దాక్షిణ్యం లేకుండా తోసి పారేయడం ఎలాగ? అతని చెయ్యిలో పడితే చింపి పారేస్తారు; అది జ్ఞానులకు సులభం.

మనలాంటి అజ్ఞానులకి అది వీలవుతుందా, చెప్పండి!

ఎన్నో లక్షలకంటే ఇతను పెద్దవారే, నేను కాదనను. ఈ లక్ష రూపయాయలని కాలి ధూలితో సమానంగా భావిస్తూ - ఉంచవృత్తి .చేసే ఇతనికి ఎటువంటి లోపమూ రాదు. అటువంటి మహానీయులతో సంసారం చేసి ఉంచవృత్తి .జీవితంలో పాల్గొన్న నాకు కూడా ఖ్యాతి లభిస్తుంది . .

ఎది గొప్ప - డబ్బా లేక జ్ఞానమా? అది నాకు తెలియదు. కాని డబ్బు ఎలాగ , ఎంత ఉన్నా, శాస్వతం కాదో అలాగే మానవులు, ఎంత పెద్ద జ్ఞానులైనా వాళ్ళ జీవితం శాస్వతం కాదే . .

అలాగ తలచడమో, చెప్పడమో పెద్ద పాపం, కాని ఈ రోజుల్లో ఎటువంటి పతివ్రతకూడా తన భర్తతో తనూ దహనమవడం లేదే? ఒక వేళ నేను అలాగ ఉండవలసి వస్తే? శివ శివా! .

ఇతను ఉంచవృత్తి .చేస్తే నా ోం గొప్ప? అందరూ నన్ను ఒక ముష్టిదనే అంటారు. కట్టిన భార్యని పీధుల్లో బిచ్చగత్తెగా వదిలారని ఈ మహా పండితుడు ˇరించిపోచి ోలు ˇబుర్లు చెప్తారు . .

అతనేమో దీన్ని చింపి పారేస్తారు, కాని నేను అలాగ చెయ్యవచ్చా? కాని, అతను అలా చెప్పి వెళ్ళిపోయారు . .

ఇప్పుడు నేను ఆ చీటితో నిలబడి ఉన్నాను, ఇది నా చేతిలో బరువుగా ఉంది. నేనేం చెయ్యాలి, చెప్పండి!

*************

.